క్లుప్తంగా

రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు



ఎస్‌ఐ వెంకన్నకు ఫిర్యాదు చేస్తున్న రిటైర్డు పోలీసుల సంఘం అధ్యక్షుడు సుధాకర్

పెన్‌పహాడ్ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసు రిటైర్డు సంఘం మండల అధ్యక్షుడు దాచేపల్లి సుధాకర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడారు. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరించిన సంఘటనపై పోలీసుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి పోలీసు వ్యవస్థపై నోరుపారేసుకొని మాట్లాడడం సమంజసంగా కాదన్నారు.

సంస్మరణ సభ 22కు వాయిదా

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో నేడు నిర్వహించ తలపెట్టిన గద్దర్ జహీర్ అలీ ఖాన్ సంస్మరణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించినందున సభను వాయిదా వేసినట్లు గద్దర్ జహీర్ అలీ ఖాన్ స్మారక కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు అనుమతి నిరాకరించారని, తిరిగి ఈనెల 22వ తేదీన సంస్కరణ సభ నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ ప్రారంభం



జాజిరెడ్డిగూడెం పీఎస్‌లో రాగిజావను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం సుధాకర్

అర్వపల్లి : రాగిజావను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాటిక సుధాకర్ కోరారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. వారానికి మూడు రోజులు రాగిజావను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ పగిళ్ల సైదులు, ఆర్.సుగుణ, జి.ఇందిర, సీహెచ్ వెంకటేశ్వర్లు, జి.మంజుల, వై.మధుసూదన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లిలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అర్జున్, సిబ్బంది యాదగిరి, యాకస్వామి, రైతులు పాల్గొన్నారు.

పాపన్న జయంతిని విజయవంతం చేయాలి

మద్దిరాల : సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కన్న వీరన్న గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో జరిగే జయంతి వేడుకలకు గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మోడెం వెంకన్న, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఆకుల ఉప్పలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఇంటింటి సర్వే



రామన్నగూడెంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీఓ సందీప్‌కుమార్

అర్వపల్లి : గృహలక్ష్మి పథకం కోసం మండల వ్యాప్తంగా 1,667 దరఖాస్తులు రాగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు రెండు రోజులుగా పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని 17 జీపీల్లో కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తున్నారు. దరఖాస్తుదారులకు ఇళ్లు ఉన్నాయా, లేవా అనే విషయమై తెలుసుకుంటున్నారు. పరిశీలన కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ కంల్లమయ్య, ఆర్‌ఐ కరుణాకర్ పర్యవేక్షిస్తున్నారు.

20న సీఎం సభ



మాట్లాడుతున్న నాయకులు

అర్వపల్లి : జిల్లా కేంద్రంలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో జరిగిన బీఆర్‌ఎస్ సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్ ఉషారాణినాగరాజు, కొప్పుల సోమిరెడ్డి, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, నాగరాజు, యాదయ్య పాల్గొన్నారు.

దొంగల హల్‌చల్!

- ఆత్మకూరు మండలంలో వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ చోరీ
- ఒకరిని పట్టుకున్న రైతులు.. మరో ఇద్దరు పరార్
- ఆలస్యంగా వెలుగులోకి చోరీ ఘటన

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండలంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. ఏటా వ్యవసాయ సీజన్ కాగానే పండుగ చేసుకుంటున్నారు. రైతులను నిండా ముంచుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా జల్సాలు తీర్చుకోవడమే లక్ష్యంగా సాగుతున్న ఈ దొంగతనాలు మండలంలో రోజురోజుకూ ఎక్కువైపోతున్నాయి. వ్యవసాయ మోటార్ల నుంచి కేబుల్ వైర్, ఆఖరికి స్టార్టర్ డబ్బాలను సైతం వదలడం లేదు. ఇటీవల ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీటిని వదలడంతో చాలామంది రైతులు ఈ కాలువపై మోటార్లు పెట్టుకుని సాగు చేస్తున్నారు. ఇదే అదునుగా దొంగలు చోరీలు చేస్తున్నారు. ఈ క్రమంలో వారం రోజులుగా మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో దాదాపు 25 మంది రైతులకు చెందిన వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లు, కాపర్ వైర్‌ను దొంగిలించారు. దీంతో అక్కడి రైతులు వారం రోజులుగా భయాందోళన చెందుతున్నారు. అలాగే ఈ నెల 15వ తేదీన అర్ధరాత్రి సమయంలో ఆత్మకూరు, ఏనుబాముల గ్రామాల శివారులోనూ దొంగలు చోరీకి పాల్పడుతుండగా.. అదే సమయంలో పొలానికి నీటిని పెట్టేందుకు కాలువ వద్దకు వెళ్తున్న రైతులు వారిని గమనించి పట్టుకున్నారు. ఈ ప్రయత్నంలో ఇద్దరు వ్యక్తులు ఆటోలో పరారు కాగా.. ఒక వ్యక్తిని పట్టుకుని ఏనుబాముల సర్పంచ్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. అతడిని అదే రాత్రి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా మూడు రోజులుగా పోలీసులు చేపడుతున్న విచారణ కొలిక్కి రాలేదు. విచారణ నేపథ్యంలో ఏపూరు గ్రామానికి చెందిన 25 మంది రైతుల దాకా తమ కాపర్ వైర్ చోరీకి గురైనట్లు స్టేషన్‌కు వచ్చి వరసగా ఫిర్యాదులు అందిస్తున్నారు. పరారీలో ఉన్న ఇద్దరు వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదు. కాగా గతంలో దొంగతనానికి సంబంధించిన కేసులో కొంత కఠినంగా వ్యవహరించే క్రమంలోనే అప్పటి ఎస్‌ఐ లింగం వివాదాస్పదం అయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రైతులను ఇబ్బందులకు గురి చేసే దొంగల విషయంలో కొంత కఠినంగానే ఉండాలని మండల రైతాంగం కోరుకుంటుంది. ఈ విషయమై ఎస్‌ఐ వెంకట్‌రెడ్డిని సంప్రదించగా కాపర్ వైరు చోరీ జరుగుతున్నట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన ఓ వ్యక్తిని రైతులు పట్టుకుని అప్పగించారు. మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలిస్తున్నాం. త్వరలోనే పరారైన వారిని పట్టుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు.



చోరీ జరిగిన కాపర్ వైర్

శ్రావణమాస పూజల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

భానుపురి : సంతోషిమాత ఆలయంలో సెప్టెంబర్ 16వ తేదీ వరకు శ్రావణమాసాంతం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు. గురువారం పట్టణంలోని దేవాలయంలో గల ఆధ్యాత్మిక గ్రంథాలయంలో శ్రావణమాస పూజల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వచ్చే నాలుగు మంగళవారాలు ఉదయం 10గంటలకు మంగళగౌరీ వ్రతాలు, రెండో శుక్రవారం ఈ నెల 25న వరలక్ష్మీ వ్రతం ఉంటుందన్నారు. అమ్మవారికి ప్రీతికరమైన పుట్టినరోజు వేడుకలను (రాఖీ పౌర్ణమి) ఈ నెల 29, 30, 31వ తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాఖీపౌర్ణమి సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి దంపతులు దర్శించుకుని అమ్మవారికి బంగారు రాఖీ సమర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు యామా పురుషోత్తం, పబ్బా ప్రకాష్, అశోక్, శ్రీశైలం, రామయ్య, మల్లికార్జున్, రాంమూర్తి, శ్రీనివాస్, బ్రహ్మయ్య, పాపిరెడ్డి, వెంకటేశం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని అందరికీ వర్తింపజేయాలి



నూతనకల్ : నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



నాగారంలో మాట్లాడుతున్న కడియం కుమార్

నూతనకల్ : గృహలక్ష్మి పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేయాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. మండలానికి వెయ్యి ఇళ్లను మంజూరు చేసి గృహలక్ష్మి పథకం ద్వారా పేదలకు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, కొమ్ము పరమేష్, బొల్క కుమార్, వెంకటమల్లు, దశరథ, వెంకటేశ్వర్లు, మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : గృహలక్ష్మి పథకానికి రేషన్‌కార్డు నిబంధన తొలగించి, అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి 9ఏళ్లు గడుస్తున్నా నేటికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. ఆయనతో పాటు గుడపూరి వెంకటేశ్వర్లు, తీగల వెంకన్న, కండె భిక్షం, మహేందర్, పద్మ, స్వరూప, అంజయ్య, యాదమ్మ, సైదులు, రాములు, శ్రీను, మంజుల, సైదమ్మ తదితరులు ఉన్నారు.

పురాతన కట్టడాలను పరిరక్షించాలి



ఆత్మకూరులో స్వామివారిని దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్ ప్రియాంక



కోనేరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆత్మకూర్(ఎస్) : చరిత్ర కలిగిన పురాతన కట్టడాల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలోని కోనేరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. కోనేరు అభివృద్ధి కోసం ఉన్నతాధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దాచారంలోని వన నర్సరీని పరిశీలించారు. వీరి వెంట ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, ఎంపీటీసీ మిర్యాల వెంకటరెడ్డి, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఏపీఓ ఈశ్వర్, బ్రహ్మం, మిరియాల శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్రంలోని యాదవులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. యాదవ విద్యార్థులకు ఉద్యోగం, విద్య, ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ దిశగా యాదవ నాయకులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యాదవులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని అన్నారు. గౌడ, నేత కార్మికుల మాదిరిగా యాదవులకు కూడా 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే పంచాలని, గృహలక్ష్మికి ఎలాంటి షరతులు లేకుండా ఇళ్లు లేని పేదలందరికీ ఇవ్వాలని, బీసీ బంధు, దళిత బంధు అర్హులైన పేదలకు ఇవ్వాలని, రెండవ విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కార్యదర్శి యాదగిరి, తిరుమలగిరి రూరల్, పట్టణ అధ్యక్షులు బంగారు రాజు, హనుమంతు యాదవ్, దీన్‌దయాళ్, మహేందర్, వెంకన్న, చంద్రయ్య, విష్ణు, రవి, వేల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సమస్యలు పరిష్కరించాలి



చివ్వెంల : మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న పీవైఎల్ నాయకులు



నూతనకల్ : ఆస్పత్రిలో వివరాలు తెలుసుకుంటున్న పీవైఎల్ నాయకులు

చివ్వెంల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నాయకులు గురువారం వైద్యాధికారి భవానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి హాస్పిటల్స్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్స్‌లో సమస్యలు పరిష్కరించకుంటే డీఎంహెచ్‌ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, బండి రవి, అశోక్, నాగరాజు, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కరువయ్యాయని తెలిపారు. ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, రోగులకు 24గంటలు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంఆర్‌ఐ, సిటీ స్కానింగ్‌లను ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్యపరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు మున్నా అశోక్, నాగరాజు, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి



డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనానికి సంబంధించి వర్కర్లకు బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గురూజీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు ఉప్పమ్మ, సైదమ్మ, రామలక్ష్మి, దాసు, విజయ, నాగమణి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం



అర్వపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య



నూతనకల్ : ఎమ్మెల్యే కిషోర్‌ను సన్మానిస్తున్న చిల్పకుంట్ల గ్రామస్తులు



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను సన్మానిస్తున్న సంగెం గ్రామస్తులు

అర్వపల్లి : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం తుంగగూడెం గ్రామానికి చెందిన పలువురు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో తిరుమలగిరిలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిలో వారిలో వార్డు సభ్యుడు కమటం రాజు, కమటం రవి, నర్సింగ శోభన్, సుమన్, సైదులు, లక్ష్మయ్య, నగేష్, సంతోష్, గౌస్, యాకూబ్, శ్రీకర్, చెన్నమల్లు, అలివేల, తుంగ వెంకన్న, శ్రీరాములు, పూలమ్మతో పాటు 150 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మన్నె లక్ష్మీనర్సయ్య యాదవ్, మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ కుంభం ఉషారాణి, బైరబోయిన రామలింగయ్య, కొప్పుల సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య, పున్న హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, నిమ్మల యాదయ్య, సందీప్, యల్లయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ : సూర్యాపేటలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. గురువారం మండల పరిధిలోని జానారెడ్డినగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రగతి నివేదన సభకు భారీ ఎత్తున ప్రజలను తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, నాగార్జున పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయడంపై హర్షం

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రం నుంచి తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం వరకు రోడ్డు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను చిల్పకుంట్ల గ్రామానికి చెందిన నాయకులు గురువారం తిరుమలగిరిలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, మండల ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్‌కుమార్, పులుసు లింగమల్లయ్య, బత్తుల సురేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని సంగెం నుంచి కోడూరు మీదుగా తిమ్మాపురం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.20కోట్లు, సంగెం నుంచి నూతనకల్ వరకు రూ.12కోట్ల నిధులు మంజూరు చేయించిన సందర్భంగా గురువారం సంగెం గ్రామస్తులు తిరుమలగిరిలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్ ఏశమల్ల సుశీల, నాయకులు దొంగరి శ్రీనివాస్, సృజన్, భిక్షం, కటకం వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు పంపిణీ చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల ఇళ్లను అర్హులైన అందరికీ ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. సూర్యాపేట పరిసర ప్రాంతాల్లోని కుసుమవారిగూడెం, కేసారం గ్రామాల్లో రెండు పడకల గదుల ఇళ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా పంపిణీ చేయడం లేదన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగించి, ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని, కొత్తగా రేషన్‌కార్డులు పెట్టుకున్న వారికి కార్డులు పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంతాల రాంబాబు, చామల అశోక్, సుధాకర్‌రెడ్డి, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి తెలిసే హడావుడిగా పథకాల అమలు



సూర్యాపేటలోని 16వ వార్డులో డిక్లరేషన్ పత్రాన్ని అందిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసే బీఆర్‌ఎస్ హడావుడిగా పథకాలను అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 16వ వార్డు శ్రీనగర్ కాలనీలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో సూర్యాపేట నియోజకవర్గంలో 25వేల ఇళ్లను మంజూరు చేయించి 20వేల ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు కేవలం 500 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించేందుకే ఆపసోపాలు పడుతున్నారన్నారు. ప్రజలంతా వాస్తవాలను గ్రహిస్తున్నారని, తప్పకుండా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీతో అధికారం కట్టబెడతారని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ పగిళ్ల శరత్, సాజిద్ ఖాన్, పెద్దిరెడ్డి రాజా, గోదల రంగారెడ్డి, నేరేళ్ల మధు, శనగాని రాంబాబుగౌడ్, నామా ప్రవీణ్, వల్దాసు దేవేందర్, రాచకొండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



ప్రాథమిక పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం బహూకరిస్తున్న దాతలు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు బైరెడ్డి వాణిశ్రీ అన్నారు. గురువారం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బోడ మహేందర్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నీటిశుద్ధి యంత్రాన్ని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి పరందాములు, బోడ నరేందర్, పుట్ట సతీష్‌గౌడ్, దండెంపల్లి సత్యనారాయణ, బోడ జానయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వాన్ని అందజేస్తున్న సోమయ్య

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సోంబాబు డిమాండ్ చేశారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్‌సీ కమిటీ వేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను, విద్యా వలంటీర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆర్.రమేష్, ప్రధాన కార్యదర్శి ఎన్.గోపి, ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ



బోనాలు ఎత్తుకెళ్తున్న మహిళలు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలను ర్యాలీగా ఊర ముత్యాలమ్మ ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బాదె ఈశ్వరమ్మధర్మయ్య, ఉప సర్పంచ్ దేశగాని శ్రీనివాస్‌గౌడ్, కుక్కడపు నరేష్, దేశగాని నర్సయ్యగౌడ్, కాకునూరి నాగరాజు, మామిడి శ్రీనివాస్‌గౌడ్, సంతోష్, భిక్షం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్‌వీఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవం

సూర్యాపేటటౌన్ : రాష్ట్రీయ విద్యార్థి సేనా పరిషత్ 7వ వార్షికోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అ ధ్యక్షుడు చామకూరి మహేందర్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వాసు, గౌతమ్, శివ, దినేష్, తరుణ్, నాగరాజు, నవకాంత్, జాని, మల్లేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో క్షుద్రపూజలు..?

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలో క్షుద్ర పూజలు జరిగాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గురువారం తెల్లవారుజామున ఆత్మకూరు ఎక్స్‌రోడ్డులో క్షుద్ర పూజలకు సంబంధించిన ఆనవాళ్లను గుర్తు తెలియని వ్యక్తులు నడిరోడ్డుపై వేశారు. ఎన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున పూజలకు ఉపయోగించిన కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, పూలతో కూడిన సామగ్రిని చూసి జనం భయపడుతున్నారు. ప్రధానమైన ఈ సెంటర్‌లో సీసీకెమెరాను ఏర్పాటు చేస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా అరికట్టే అవకాశం ఉంటుందని, ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సామాజిక చైతన్య సభల పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూర్ (ఎస్) : ఈ నెల 18న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బగాని భిక్షంగౌడ్ కోరారు. గురువారం ఆత్మకూరు మండలంలోని నశీంపేట గ్రామంలో జయంతి సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మూల ఎల్లయ్య, దంతురి సోమన్న, మండల అధ్యక్షుడు నోముల వెంకన్న, మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పెన్‌పహాడ్ : పొట్లపహాడ్, సింగారెడ్డిపాలెం గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు కటికం రఘునాథం, పేర్ల దేవలింగంలు ఇటీవల మృతి చెందారు. దీంతో గురువారం మృతుల కుటుంబాలను బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, చెన్ను రమణారెడ్డి, సాలయ్య, విజయ్, మహేష్, నగేష్, అప్పయ్య, ఎలమంచి, సైదులు, సుందర్, జానిబాబు పాల్గొన్నారు.